ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక



## కేసీఆర్ పిటిషన్‌పై
# సుప్రీంలో విచారణ
### విచారణ వాయిదా

హైదరాబాద్, జులై 15 (ప్రభాత ఉదయం): తెలంగాణ మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్.. సుప్రీం కోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. అయితే.. కేసీఆర్ వేసిన పిటిషన్‌పై సుప్రీం కోర్టులు విచారణ జరగ్గా.. కీలక పరిణామం చోటుచేసుకుంది. రేవంత్ రెడ్డి సర్కార్ ఏర్పాటు చేసిన జస్టిస్ నర్సింహా రెడ్డి కమిషన్‌ను రద్దు చేయాలంటూ మాజీ సీఎం కేసీఆర్ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ డీవై. చంద్రచూడ్ ధర్మాసం విచారణ చేపట్టగా.. సీనియర్ న్యాయవాది అందుబాటులో లేకపోవడంతో తొలుత కేసీఆర్ తరఫు న్యాయవాది మోహిత్ రావు పాస్ ఓవర్ కోరారు. అయితే.. ఆ సీనియర్ న్యాయవాది.. కోర్టు పనివేళలు ముగిసే సమయానికి రావడంతో.. విచారణను ..మిగతా 2లో

సంపుటి: 2 | సంచిక: 96 | పేజీలు: 4 | వెల: రూ.3/- | మంగళవారం 16 జులై 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్

## పంట రుణమాఫీ పథకం
# మార్గదర్శకాలు విడుదల
### నిబంధనలను బట్టి కొంత మందికి వర్తించని రుణమాఫీ
### రుణమాఫీ వర్తించని రైతుల వివరాలివిగో..!

**అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆగస్టు 15 లోపల 2 లక్షల రుణమాఫీని చేసేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ కసరత్తు చేస్తోంది. ఈ మేరకు.. ఈరోజు పంట రుణమాఫీకి సంబంధించిన మార్గదర్శకాలను ప్రభుత్వం విడుదల చేసింది. ఇందులో.. రుణమాఫీ పథకానికి సంబంధించిన నియమ నిబంధనలకు స్పష్టంగా పేర్కొంది ప్రభుత్వం. కాగా.. ఈ నిబంధనలను పరిగణలోకి తీసుకుంటే.. రాష్ట్రంలోని కొంత మంది రైతులకు రుణమాఫీ పథకం వర్తించదని తెలుస్తోంది.**




హైదరాబాద్, జులై 15 (ప్రభాత ఉదయం): తెలంగాణ రైతులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న పంట రుణమాఫీ అమలుకు సమయం ఆసన్నమైంది. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు ఆగస్టు 15వ తేదీలోపల 2 లక్షల రుణమాఫీని పూర్తి చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఇప్పటికే కేబినెట్ ఆమోదం తెలపగా.. ఈరోజు పంట రుణమాఫీ మార్గదర్శకాలు కూడా విడుదల చేసింది సర్కారు. కాగా.. ఈ మార్గదర్శకాలలో రేవంత్ రెడ్డి సర్కారు రేషన్ కార్డును తప్పనిసరి చేయటమే కాకుండా.. కొన్ని నిబంధనలు కూడా పెట్టటం గమనార్హం. ఈ మార్గదర్శకాల నేపథ్యంలో.. రైతులందరికీ ఈ రుణమాఫీ పథకం వర్తించదు. పూర్తి వివరాలివిగో.. ఆహార భద్రతా కార్డు ..మిగతా 2లో



## కాంగ్రెస్ పార్టీలో చేరిన
# మరో బీఆర్ఎస్ ఎమ్మెల్యే
### కాంగ్రెస్ కండువా కప్పుకున్న గూడెం మహిపాల్ రెడ్డి
### బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేల సంఖ్య 10

హైదరాబాద్, జులై 15 (ప్రభాత ఉదయం): బీఆర్ఎస్‌కు ఆ పార్టీ ఎమ్మెల్యేలు షాకులిచ్చే కార్యక్రమం కొనసాగుతోంది. కారు దిగుతూ కాంగ్రెస్ కండువా కప్పుకుంటున్నారు గులాబీ ఎమ్మెల్యేలు. ఇప్పటికే 9 మంది అధికారికంగా హస్తం గూటికి చేరుకోగా.. ఇప్పుడు మరో ఎమ్మెల్యే కూడా అఫీషియల్‌గా చేరిపోయారు. పటాన్ చెరు బీఆర్ఎస్ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కాంగ్రెస్‌లో చేరనున్నారంటూ ..మిగతా 2లో



సీఎం రేవంత్ రెడ్డికి నియోజకవర్గ అభివృద్ధిపై వివరిస్తున్న ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి

## గద్వాల జిల్లాలో నీటిపారుదల ప్రాజెక్టులకు
# సహకరిస్తాం
### సీఎం రేవంత్ రెడ్డి
### గట్టు ఎత్తిపోతల పథకం పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తాం

గద్వాల జిల్లా ప్రతినిధి,జూలై 15(ప్రభాత ఉదయం)గట్టు ఎత్తిపోతల పథకం రిజర్వాయర్ నిర్మాణానికి నిధుల విడుదల చేసి సకాలంలో నిర్మాణ పనులు పూర్తి చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్‌లో సీఎం క్యాంపు కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి ని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా గద్వాల నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న సాగునీటి ప్రాజెక్టు నిర్మాణ పనులు, అభివృద్ధి పనులపై సిఎంకు వినతి పత్రం అందజేశారు. గద్వాల నియోజకవర్గంలోని నెట్టెంపాడు, ర్యాలంపాడు, ప్రాజెక్టుల నిర్మాణంలో నీటి సామర్థ్యంలో పెంచాలని, అదే విధంగా గట్టు ఎత్తిపోతల పథకం నీటి సామర్థ్యాన్ని పెంచుతూ నిర్మాణానికి నిధులను విడుదల చేయాలని కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు పెండింగ్ పనుల కోసం నిధులను విడుదల చేయాలని విన్నపించారు. అదేవిధంగా గద్వాల నియోజకవర్గంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై సీఎం దృష్టికి తీసుకెళ్లి, గద్వాల నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి కోరినట్లు తెలిపారు. ఇందుకు సీఎం రేవంత్ రెడ్డి స్థానుకూలంగా స్పందించి గద్వాలపై ప్రత్యేకంగా దృష్టి సారించి, త్వరతిగతిన అభివృద్ధి పనులు పూర్తయ్యే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు గద్వాల ఎమ్మెల్యే బండ్ల వెల్లడించారు.

# ఉద్రిక్తంగా సెక్రటేరియట్ ముట్టడి
### రేవంత్ సర్కార్‌పై నిరుద్యోగుల ఆగ్రహం



హైదరాబాద్, జులై 15 (ప్రభాత ఉదయం): తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న నిరుద్యోగుల ఉద్యమానికి తెలంగాణ ప్రభుత్వం స్పందించలేదు. గత కొన్ని వారాలుగా డీఎస్సీ పరీక్షలను వాయిదా వేయాలని రేవంత్ ప్రభుత్వం పైన నిరుద్యోగులు ఒత్తిడి తెస్తున్నా యధావిధిగా పరీక్షలు నిర్వహించాలని నిర్ణయించిన తెలంగాణ ప్రభుత్వం ఈ మేరకు డీఎస్సీ షెడ్యూల్ విడుదల చేసింది. పోస్టులు పెంచి మెగా డీఎస్సీ వేయాలని, ప్రస్తుత డీఎస్సీ పరీక్షలు వాయిదా వేయాలని కోరుతున్న నిరుద్యోగులకు రేవంత్ సర్కార్ షాక్ ఇచ్చింది. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి తిరిగి షాక్ కచ్చితంగా ఇచ్చి తీరుతాం అంటున్నారు నిరుద్యోగులు. ఉస్మానియా యూనివర్సిటీలో నిన్న రాత్రి అంతా ఆందోళన చేస్తూనే ఉన్న ..మిగతా 2లో

## స్థానిక సంస్థల ఎన్నికల్లో
# బీసీ రిజర్వేషన్ల పెంపు



### అధికారులకు కీలక ఆదేశాలిచ్చిన సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, జులై 15 (ప్రభాత ఉదయం): తెలంగాణలో మరో ఎన్నికల సంబురానికి సమయం దగ్గరపడుతోంది. ఇటీవలే పార్లమెంట్ ఎన్నికలు ముగియగా.. ఇప్పుడు సర్పంచ్ ఎన్నికలకు సమయం ఆసన్నమైంది. ఇప్పటికే సర్పంచ్‌లు, జడ్పీటీసీలు, ఎంపీటీసీల పదవీ కాలం ముగియగా.. త్వరలోనే ఎన్నికలు నిర్వహించేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ సన్నద్ధమవుతోంది. ఈ క్రమంలోనే.. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల పెంపుతో పాటు ఇతర ..మిగతా 2లో

## ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ టిఆర్ఎస్‌ను
# వీడడానికి కారణం ఏంటి?
### ఏం అభివృద్ధి చేయడం కోసం ప్రకాష్ గౌడ్ పార్టీ మారాడో చెప్పాలి
### కాంగ్రెస్‌లో చేరి ఆయన ఏం సాధిస్తారు.
### సూటిగా ప్రశ్నించిన టిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి
### పార్టీ నాయకులకు అండగా ఉంటాను.. ప్రజా సమస్యలపై పోరాటం చేస్తా



మీడియాతో మాట్లాడుతున్న బి ఆర్ ఎస్ యువనేత కార్తీక్ రెడ్డి

శంషాబాద్, జూలై 15 (ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఏమి సాధించడం కోసం టిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లారో ప్రజలకు తెలియజేయాలని టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ప్రశ్నించారు. సోమవారం శంషాబాద్ లోని టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ...ప్రకాష్ గౌడ్ వివరిస్తున్న విధానం పై తీవ్రంగా మండిపడ్డారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా అవకాశం కల్పించిన టిఆర్ఎస్ పార్టీని నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిపించిన నియోజకవర్గ ప్రజలను మోసం చేసి అధికార పార్టీలోకి వెళ్లడాన్ని తీవ్రంగా ఖండించారు. కెసిఆర్ హయాంలో నాలుగు వేల కోట్ల రూపాయలతో రాజేంద్ర నగర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశానని పదే పదే చెప్పుకున్న ప్రకాష్ గౌడ్ ఇప్పుడు ఏం సాధించారని కోసం పార్టీ మారారని ఆయన ప్రశ్నించారు. ప్రకాష్ గౌడ్ భవిష్యత్తులో రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని ఏ విధంగా అభివృద్ధి చేయాలనుకుంటున్నారో కనీసం ఆయన దగ్గర ప్రణాళిక ఉన్నదా అని ప్రశ్నించారు. ఎంతో కష్టపడి ఆయనను గెలిపించిన పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలను వంచించి పార్టీ మారడాన్ని ప్రజలు తీవ్రంగా పరిగణిస్తున్నారని అన్నారు. పార్టీ ..మిగతా 2లో



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎంపీ డీకే అరుణ

# నూతన అభివృద్ధికి స్వీకారం
### నవాబ్ పేట్ నుండి తిరుమలాపూర్ వరకు డబుల్ రోడ్డును శంకుస్థాపన చేసిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.. పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ

నవాబ్ పేట్, జూలై15(ప్రభాత ఉదయం) రాష్ట్రంలో ప్రధాన వ్యవస్థను ఆధునీకరించి రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్లడానికి చిత్తశుద్ధితో పని చేస్తున్నామని తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. సోమవారం జడ్చర్ల నియోజకవర్గం పరిధిలోని నవాబ్ పేట్ మండలంలోని నవాబ్ పేట్ నుండి తిరుమలాపూర్ వరకు జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి సహకారంతో 20 కోట్లతో నూతనంగా ఏర్పాటు చేస్తున్న డబుల్ రోడ్డును సోమవారం రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ ముఖ్యఅతిథులుగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి , జి మధుసూదన్ రెడ్డి హాజరయ్యారు.

# పంట రుణమాఫీ పథకం
# మార్గదర్శకాలు విడుదల

మొదటి పేజీ తరువాయి...

ప్రామాణికంగానే ఈ పంట రుణమాఫీని ప్రభుత్వం అమలు చేస్తుండటంతో.. ఇది కేవలం తెల్లరేషన్ కార్డుదారులకు మాత్రం ఈ పథకం వర్తించనుంది. దీన్ని బట్టి.. పింక్ రేషన్ కార్డు దారులతో పాటు ట్యాక్స్ పేయర్లకు కూడా రుణమాఫీ పథకం వర్తించదని తెలుస్తోంది. ఇక.. ఈ పథకం స్వల్పకాలిక పంట రుణాలకు వర్తిస్తుందని మార్గదర్శకాల్లో ప్రభుత్వం పేర్కొంది. అయితే.. దీర్ఘకాలిక పంటలకు ఈ రుణమాఫీ వర్తించదన్న మాట. అంటే.. వరి, పత్తి, చెరుకు, కూరగాయలు లాంటి సీజనల్ పంటలకు మాత్రమే ఈ పథకం వర్తించనుంది. ఇక.. మామిడి, నిమ్మ, బత్తాయి లాంటి దీర్ఘ కాలిక పంటలకు రుణమాఫీ వర్తించదు. మరోవైపు..రాష్ట్రంలో ఉన్న షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు, జిల్లా సహకార కేంద్ర బ్యాంకులు వాటి బ్రాంచ్‌ల నుంచి రైతులు తీసుకున్న పంట రుణాలకు మాత్రమే ఈ పథకం వర్తిస్తుంది. మిగతా ప్రైవేటు బ్యాంకుల్లో తీసుకున్న రుణాలకు వర్తించదు. మరోవైపు.. పంట రుణమాఫీ కోసం డెడ్ లైన్ 12 డిసెంబర్ 2018 నుంచి 09 డిసెంబర్ 2023గా ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మధ్య తీసుకున్న రుణాలనే ప్రభుత్వం మాఫీ చేయనుంది. అంతకు ముందు గానీ, ఆ తర్వాత గానీ తీసుకున్న రుణాలకు ఈ పథకం వర్తించదు. మరోవైపు.. 2 లక్షలకు పైగా రుణం ఉన్న రైతులకు కూడా ఈ పథకం వర్తిస్తుంది కానీ.. అందుకు కొంచెం మెలిక




పెట్టింది ప్రభుత్వం. మొదటగా.. రైతులు 2 లక్షలకు పైబడివున్న రుణాన్ని బ్యాంకుకు చెల్లించాల్సి ఉంటుంది. ఆ తరువాత.. అర్హత గల 2 లక్షల మొత్తాన్ని రైతు అకౌంట్‌కు బదిలీ చేయనున్నారు. 2 లక్షల కంటే ఎక్కువ రుణం ఉన్న పరిస్థితుల్లో కుటుంబంలో రుణం తీసుకున్న మహిళల రుణాన్ని మొదట మాఫీ చేసి, మిగతా మొత్తాన్ని దామాషా పద్ధతిలో పురుషుల పేరు మీద తీసుకున్న రుణాలను మాఫీ చేస్తారు. ఇక.. ఈ రుణమాఫీ ఎస్‌హెచ్‌జిలు, జెఎల్‌జీలు, ఆర్ఎంజీలు, ఎస్ఇసీఎస్‌కు తీసుకున్న రుణాలకు ఈ పథకం వర్తించదు. ఈ రుణమాఫీ పునర్వ్యవస్థీకరించిన లేదా రీషెడ్యూలు చేసిన రుణాలకు కూడా ఈ పథకం వర్తించదు. కంపెనీలు, ఫర్మ్ వంటి సంస్థలకి ఇచ్చిన పంట రుణాలకు కూడా వర్తించదని మార్గదర్శకాల్లో ప్రభుత్వం పేర్కొంది.



కాంగ్రెస్ నాయకులు కోరని బాల్ రాజ్ ను పరమార్శిస్తున్న జర్నలిస్టులు

## కోరని బాల్‌రాజ్ త్వరగా కొలుకోవాలి: జర్నలిస్టులు

బుద్వేల్, జూలై15(ప్రభాత ఉదయం): కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు, బుద్వేల్ వాస్తవ్యులు కోరని బాల్ రాజ్ త్వరగా కోలుకోవాలని భగవంతుని ప్రార్థిస్తున్నామని జర్నలిస్టు సంఘం నాయకులు అన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొంది రెండు రోజుల క్రితం ఇంటికి వచ్చిన కోరని బాల్ రాజ్ ను జర్నలిస్టు సంఘం నాయకులు పి. వెంకటేష్ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం కలిసి పరమార్శించారు. ధైర్యంగా ఉండాలని సూచించారు. కోరని బాల్ రాజ్ ను పరమార్శించిన వారిలో ఎం. బుజంగరెడ్డి, ఎ. భీమయ్య, పి. సూర్యనారాయణ, ఎం. బాలసుబ్రమణ్యం, శ్రీకాంత్, కోరని మహేష్, కె. నర్సింహ, భాను ప్రసాద్ తదితరులు ఉన్నారు.



## శ్రీశైల భ్రమరాంబిక, మల్లికార్జున స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావు దంపతులు

కూకట్‌పల్లి, జూలై 15 (ప్రభాత ఉదయం)కూకట్‌పల్లి నియోజక వర్గం బాలాజీనగర్ డివిజన్ కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావు పుట్టిన రోజు సందర్భంగా పగుడాల శిరీష బాబురావు దంపతులు కలిసి శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారిని దర్శించుకొని స్వామివారికి ఏక వార రుద్రాభిషేకం, స్పర్శ దర్శనం చేసుకొని స్వామి వారి అనుగ్రహాన్ని పొందారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సిహెచ్ ప్రభాకర్ గౌడ్, సప్పిడి శ్రీనివాస్ రావు, ఉమాకాంత్, అశోక్ రెడ్డి, భాస్కర్ రావు, సుశీల్ కుమార్, సంతు, శ్రవణ్, మన్మద్ రావు, నర్సింగ్ రావు, రవి, లక్ష్మి, శారద, సుభాషిణి, లత, ప్రేమలత, తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీలో చేరిన
## మరో బీఆర్ఎస్ ఎమ్మెల్యే

మొదటి పేజీ తరువాయి...

నిన్నటివరకూ.. సోషల్ మీడియాల్లో వార్తలు వైరల్ కాగా.. వాటికి చెక్ పెడుతూ డైరెక్టుగా సీఎం రేవంత్ రెడ్డి నివాసానికి వెళ్లి.. కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. మహిపాల్ రెడ్డితో పాటు మహిపాల్ రెడ్డితో పాటు జహీరాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసిన గాలి అనిల్ కూడా తిరిగి సొంత గూటికీ చేరుకున్నారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో మహిపాల్ రెడ్డి, అనిల్ కుమార్‌కు కాంగ్రెస్ కండువా కప్పి సీఎం రేవంత్ పార్టీలోకి స్వాగతించారు. వీరితో పాటు ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందిన పలువురు నేతలు కూడా కాంగ్రెస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సొంత జిల్లా అయిన మెదక్ నుంచి కీలక నేతలు కాంగ్రెస్‌లో చేరటం ఇప్పుడు సర్వత్రా చర్చనీయాశంగా మారింది. గూడెం మహిపాల్ రెడ్డి చేరికతో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యే సంఖ్య పదికి చేరింది. మహిపాల్ రెడ్డి కంటే ముందు దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు, పోచారం శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ సంజయ్ కుమార్, కాలే యాదయ్య, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, ప్రకాష్ గౌడ్, అరికెపూడి గాంధీ.. బీఆర్ఎస్ పార్టీని వీడి హస్తం గూటికి చేరుకున్నారు. అయితే.. ఈ ఎమ్మెల్యేలతో పాటు ఆరుగురు ఎమ్మెల్సీలు కూడా కాంగ్రెస్ కండువా కప్పుకోవటం గమనార్హం. అయితే.. బీఆర్ఎస్ పార్టీ శాసనసభ పక్షాన్ని కాంగ్రెస్‌లో విలీనం చేసుకునే దిశగా కాంగ్రెస్ పార్టీ ఆపరేషన్ ఆకర్ష్ కార్యక్రమంలో వేగం పెంచింది. ఈరోజుతో కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేల సంఖ్య పదికి చేరుకోగా.. మరికొంత మంది ఎమ్మెల్యేలతో కూడా చర్చలు పూర్తయ్యాయని.. వాళ్లు కూడా త్వరలోనే అధికారికంగా కాంగ్రెస్ కండువా కప్పుకోనున్నట్టు వార్తలు వస్తున్నాయి. ఈ మేరకు ఆ పార్టీ నేతలే బహిరంగంగా ప్రకటన చేస్తుండటం గమనార్హం.

## కేసీఆర్ పిటిషన్‌పై
## సుప్రీంలో విచారణ

మొదటి పేజీ తరువాయి...

వాయిదా వేసారు. మంగళవారం ఉదయం విచారణ చేస్తామని ధర్మాసనం తెలిపింది. తెలంగాణలో బీఆర్ఎస్ హయాంలో జరిగిన విద్యుత్ కొనుగోళ్లతో పాటు యాదాద్రి, భద్రాద్రి పవర్ ప్లాంట్ల నిర్మాణంలో అవినీతి జరిగిందని వచ్చిన ఆరోపణల నేపథ్యంలో.. జస్టిస్ నర్సింహా రెడ్డి కమిషన్ వేసి రేవంత్ రెడ్డి సర్కార్ న్యాయ విచారణ జరిపిస్తోంది. కాగా.. విచారణకు హాజరుకావాలంటూ కేసీఆర్‌కు జస్టిస్ నర్సింహా రెడ్డి కమిషన్ నోటీసులు జారీ చేసింది. కమిషన్ జారీ చేసిన నోటీసులపై కేసీఆర్ తీవ్రంగా స్పందించారు. మొదట.. కమిషన్ విచారణ సరిగ్గా జరగట్లేదని.. కమిషన్ ఛైర్మన్ స్వచ్ఛందంగా వైదొలగాలంటూ సూదీర్ఘ లేఖ రాశారు కేసీఆర్. అనంతరం.. కమిషన్ ఏర్పాటనేది నిబంధనలకు విర్ధుమని.. దాన్ని రద్దు చేయాలంటూ.. తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు గులాబీ బాస్. అయితే.. తమ ముందు విచారణకు హాజరు కావాలని కేసీఆర్‌కు నోటీసు పంపినా.. ఆయన రాలేదని హైకోర్టుకు జస్టిస్ నరసింహా రెడ్డి కమిషన్ తెలిపింది. అయితే.. పిటిషన్‌లో కేసీఆర్ చేసిన ఆరోపణలపై సరైన ఆధారాలను కోర్టుకు సమర్పించలేదన్న కారణంతో.. ఆ పిటిషన్‌ను హైకోర్టు తిరస్కరించింది. దీంతో.. హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ.. సుప్రీం కోర్టును ఆశ్రయించారు గులాబీ బాస్. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టగా.. న్యాయవారి ఆలస్యం కారణంగా విచారణ వాయిదా పడింది.

## ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ టిఆర్ఎస్‌ను
## వీడడానికి కారణం ఏంటి?

మొదటి పేజీ తరువాయి...

నాయకులు కార్యకర్తలకు అండగా ఉంటానని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా ప్రజా ఉద్యమాన్ని చేపడుతామని అన్నారు. నిరంతరం ప్రజల మధ్యన ఉంటూ ప్రజా సమస్యలపై పోరాటం చేస్తానని కార్తీక్ రెడ్డి అన్నారు. విలేకరుల సమావేశంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు కొనమోల్ల శ్రీనివాస్. చిన్నగండు రాజేందర్. కూచిరెడ్డి శంకర్ రెడ్డి. కూచిరెడ్డి చక్రధర్ రెడ్డి. చలివేంద్రి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## ఉద్రిక్తంగా
## సెక్రటేరియట్ ముట్టడి

మొదటి పేజీ తరువాయి...

DSC అభ్యర్థులు రేవంత్ సర్కారు తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

### రేవంత్ ప్రభుత్వంపై నిరుద్యోగుల నిప్పులు

టెట్‌కు, డీఎస్సీకి పొంతన లేని సిలబస్ ఉండడంతో ప్రిపరేషన్‌కు సమయం సరిపోవడం లేదని అభ్యర్థులు ఆందోళన బాట పట్టారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్న తాము తమ డిమాండ్ నుండి పక్కకు తప్పుకునే లేదని తేల్చి చెప్పారు. నిన్న రాత్రంతా ఉస్మానియా యూనివర్సిటీలో ఆందోళన నిర్వహించిన డీఎస్సి అభ్యర్థులు రేవంత్ సర్కారు తీరు పైన నిప్పులు చెరిగారు.

### గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పక్షాన నిరుద్యోగులు.. కానీచేసిందేంటి

గత ఎన్నికల సమయంలో బస్సు యాత్రలు చేసి ఊరూరు తిరిగి నిరుద్యోగుల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని అవ్వా తాతల కాళ్ళు మొక్కి ఓట్లు వేయించాము అని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగుల కోసం చేస్తున్నది ఏమీ లేదని వారు మండిపడ్డారు. ఇందిరమ్మ రాజ్యంలో ఇబ్బందులు ఉండవని చెప్పి మహిళలను అర్ధరాత్రి రోడ్డు మీదకు ఈడ్చారని డీఎస్సీ మహిళా అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేశారు.

### ఇదీ కాంగ్రెస్ మా నిరుద్యోగులకు ఇస్తున్న బహుమానం

నిరుద్యోగులకు 2 లక్షల కొలువులు ఇస్తామని చెప్పి అర్ధ రాత్రి రోడ్ల మీద కూర్చోవడమే కొలువులు చేశారని వారి ప్రభుత్వ తీరుపై విమర్శలు గుప్పించారు. ఇదీ కాంగ్రెస్ మా నిరుద్యోగులకు ఇస్తున్న బహుమానం అంటూ మండిపడ్డారు. అర్ధ రాత్రి పూట మహిళలు మాకు చదువుకోడానికి సమయం ఇవ్వమని అడుగుతున్నారంటే అసలు మీ దౌర్భాగ్యపు పాలన ఎలా ఉందో అర్థమవుతుంది అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

### పదేళ్ళ నియంతకు బుద్ధి చెప్పినం.. రేవంత్ కు డీఎస్సీ అభ్యర్థుల హెచ్చరిక

నిరుద్యోగులు అందరం తెచ్చుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం మమ్మల్ని ఇలా అర్ధరాత్రి రోడ్డు మీద నిలబెట్టడం సిగ్గుచేటు అని డీఎస్సీ అభ్యర్థులు తెలిపారు. పదేళ్లు పాలన చేసిన నియంత కు బుద్ధి చెప్పినట్టే రేవంత్ రెడ్డికి కూడా అదే గతి పడుతుందని కచ్చితంగా నిరుద్యోగులు భవిష్యత్తులో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలు, పంచాయితీ ఎన్నికలలో రేవంత్ సర్కార్ ను ఓడించి తీరుతామన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో
## బీసీ రిజర్వేషన్ల పెంపు

మొదటి పేజీ తరువాయి...

అంశాలపై సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన తరగతుల రిజర్వేషన్ల పెంచడానికి అవసరమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులకు రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో కుల గణన నిర్వహించాలని ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకున్నందున.. ఆ నివేదిక ఆధారంగా పంచాయతీ ఎన్నికలకు వెళ్లడానికి ఎంత సమయం పడుతుందన్న వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. బీసీ రిజర్వేషన్ల పెంపుతో పాటు స్థానిక సంస్థలకు కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు ఆగిపోకుండా సాధ్యమైనంత తొందరగా ఎన్నికలు నిర్వహించేందుకు అవసరమైన ప్రణాళిక సిద్ధం చేయాలని రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఉమ్మడి రాష్ట్రం నుంచి తెలంగాణలో జరిగిన పంచాయతీ ఎన్నికల వరకు అనుసరించిన విధానాలు, వివిధ రాష్ట్రాల స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లపై సుప్రీం కోర్టులో దాఖలైన కేసులు, వాటి తీర్పులు, పర్యవసనాలను మాజీ మంత్రి జానారెడ్డి వివరించారు. ఇప్పటివరకు అనుసరించిన రిజర్వేషన్ల విధానాలపై క్రమ పద్ధతిలో నివేదిక రూపొందించాలని అధికారులను రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఈ విషయంలో పంచాయతీరాజ్ శాఖ నిపుణులు, మాజీ ఉన్నతాధికారుల సలహాలు తీసుకోవాలని, చట్టపరమైన విషయాల్లో అడ్వకేట్ జనరల్‌తో చర్చించాలని సూచించారు. మిగతా రాష్ట్రాలు రిజర్వేషన్ల విషయంలో అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేసి సాధ్యమైనంత తొందరగా నివేదిక రూపొందిస్తే శాసనసభ సమావేశాలకు ముందే మారోసారి సమావేశమై తుది నిర్ణయం తీసుకుందామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు పాల్గొన్నారు. రాష్ట్రంలో ప్రగతి, ప్రభుత్వ కార్యక్రమాలు, పథకాల అమలుపై రేపు (జులై 16న) కలెక్టర్లు, ఎస్పీలతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశం కానున్నారు. ఈ సమావేశంలో.. ప్రభుత్వ పాలన, ధరణి సమస్యలు, వ్యవసాయ సీజన్‌కు సన్నాహాలు, సీజనల్ వ్యాధుల నిర్వహణ, వైద్య ఆరోగ్య సేవల పెంపుదల, వన మహోత్సవం, మహిళా సాధికారత, పాఠశాలల్లో మెరుగుదలలు, విద్యా సంవత్సరం ప్రారంభం, రైతు భరోసా వంటి అంశాలపై చర్చించారు. అంతేకాకుండా రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్, మాదక ద్రవ్యాలను ఎదుర్కునేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కూడా సమీక్షించనున్నారు.

# అలిగిన సబితమ్మ

హైదరాబాద్, జులై 14 (ప్రభాత ఉదయం): సాధారణంగా ప్రతి పక్షంలో ఉన్న ప్రజాప్రతినిధులు పట్ల అధికారులు ప్రోటోకాల్ సరిగా ఉండదు. ఈ మధ్య ఏ ప్రభుత్వం ఉన్నా ఇదే జరుగుతోంది. తాజాగా మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అలిగారు.

బోనాల పండుగ చెక్కుల పంపిణీ సందర్భంగా రాష్ట్ర మాజీ విద్యాశాఖ మంత్రి, మహేశ్వరం సిట్టింగ్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రొటోకాల్‌ను పూర్తిగా ఉల్లంఘించారని ఆరోపిస్తూ స్టేజ్ ముందు బైఠాయించారు. మహేశ్వరంలోని ఖిల్లా మైసమ్మ ఆలయంలో సోమవారం ఈ ఘటన చోటుచేసుకుంది. చెక్కుల పంపిణీ సందర్భంగా భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ఎమ్మెల్యేగా సబితా ఇంద్ర రెడ్డి అక్కడి వచ్చారు. అయితే అధికారి మాత్రం కాంగ్రెస్ మహేశ్వరం ఇన్‌చార్జి కిచ్చన్నగారి లక్ష్మా రెడ్డిని సమావేశానికి హాజరు కావాలని అభ్యర్థించారు. దీంతో సబిదా ఇంద్రా రెడ్డి ఆగ్రహ వ్యక్తం చేశారు. ఆమె ఎగ్జిక్యూటివ్ అధికారిని ప్రశ్నించారు. సబితా ఇంద్రారెడ్డి మద్దతుదారులను ఆలయంలోకి అనుమతించకపోవడంతో బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తల మధ్య ఘర్షణ జరిగింది. ఇది గందరగోళానికి దారితీసింది. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన వ్యక్తులను వేదికపైకి అనుమతించడం ప్రొటోకాల్ ఉల్లంఘనేనని ఆమె నిరసన వ్యక్తం చేశారు. అయితే గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులను కూడా గౌరవించలేదని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. సబితా ఇంద్రా రెడ్డి ఘటనకు సంబంధించి బీఆర్ఎస్ నేత క్రిశాక్ ఎక్స్ పోస్ట్ చేశారు. “ఆమె 5 సార్లు ఎమ్మెల్యే, ఎప్పుడూ ఓటమిని చూడలేదు. ఆమె తెలంగాణ రాష్ట్ర మంత్రిగా... వేదికపై కూర్చున్న కాంగ్రెస్ నేతలు ఎమ్మెల్యేలు కూడా కాదు...మహిళా ఎమ్మెల్యేకు అక్కడ స్థానం లేదు. ఆమె కూర్చుని ఉంది. ఆమె పేరు సబితా ఇంద్రారెడ్డి” అని ట్వీట్ చేశారు.



# రాజేంద్రనగర్ ఆర్టీసీ బస్సు డిపోలో ఉద్యోగులకు క్రీడా పోటీలు



పోటీలలో పాల్గొన్న మహిళా కాండక్టర్లు



రాజేంద్రనగర్ ఆర్టీసీ బస్సు డిపో ఉద్యోగుల ఆనందం

బుద్వేల్, జూలై15(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ ఆర్టీసీ బస్సు డిపోలో జూలై నెలకు సంబంధించి "లక్ష్యే లక్ష్యం" కార్యక్రమం సోమవారం నిర్వహించారు. అందులో భాగంగా ఉద్యోగుల మనో వికాసాన్ని పెంపొందించడానికి , ఉద్యోగులలో పోటీ తత్వాన్ని పెంచడానికి 100 మీటర్ల రన్నింగ్ , 400 మీటర్స్ ఫాస్ట్ వాకింగ్ , మ్యూజికల్ చైర్, బాస్కెట్ బాల్, మెహేంది కాంపిటీషన్ తో పాటు ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో గెలుపొందిన ఉద్యోగులను ఘనంగా సత్కరించడం జరిగింది . ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ ఎం. శ్రీనాథ్ మాట్లాడుతూ ఆటలు మనలో శారీరక దృఢత్వాన్ని, నూతన ఉత్తేజాన్ని కలిగిస్తాయన్నారు. శారీరక అలసటను మర్చిపోయి తిరిగి ఉత్తేజితమవుతామని తెలియజేయడం జరిగింది. బహుమతి ప్రధాన కార్యక్రమంలో డిపో మేనేజర్ శ్రీనాథ్, అసిస్టెంట్ మేనేజర్ రవికుమార్ , ఎస్ టి ఐ సుశీల , డిపోలోని ఉద్యోగులు పాల్గొనడం జరిగింది .



బాబుల్ రెడ్డి నగర్ కాలనీ శ్రీ పోచమ్మ దేవాలయం వద్ద జరుగుతున్న సీ సీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న మాజీ కౌన్సిలర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎస్. వెంకటేష్

## రోడ్డు పనుల పరిశీలన

బుద్వేల్, జూలై15 (ప్రభాత ఉదయం): బాబుల్ రెడ్డి నగర్ లోని పోచమ్మ దేవాలయం వద్ద సీసీ రోడ్డు పనులను మాజీ కౌన్సిలర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎస్. వెంకటేష్ దగ్గరుండి పర్యవేక్షించారు. వార్డు కమిటీ మాజీ సభ్యులు సోమ శ్రీనివాస్ తో పాటు స్థానిక నాయకులు రవి, ఉప్పల్ శీను, కిషోర్, కార్తీక్ ముదిరాజ్, ప్రకాష్, రవిలు పాల్గొన్నారు.



తెలంగాణ రాష్ట్ర మైనారిటీ గురుకుల విద్యాసంస్థల వైస్ చైర్మన్ ఫహీమ్ ఖురేషీ ని కలసిన రాజేంద్రనగర్ డివిజన్ కాంగ్రెస్ మైనారిటీ విభాగం యువత అధ్యక్షుడు మహ్మద్ గౌస్ అలీ

## మైనారిటీల సంక్షేమానికి బాటలు వేయాలి

బుద్వేల్, జూలై15(ప్రభాత ఉదయం):మైనారిటీల సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర మైనారిటీ గురుకుల విద్యాసంస్థలకు వైస్ చైర్మన్ గా నియమితులైన ఫహీమ్ ఖురేషీ సహకారం అందించాలని కాంగ్రెస్ పార్టీ రాజేందర్ నగర్ డివిజన్ మైనారిటీ యువజన విభాగం అధ్యక్షుడు మహమ్మద్ గౌస్ అలీ కోరారు. శనివారం మహమ్మద్ గౌస్ అలీ ఫహీమ్ ఖురేషిని మర్యాదపూర్వకంగా కలిశారు. రాజేంద్ర నగర్ ప్రాంత అభివృద్ధికి కృషి చేయాలన్నారు.



ఆర్డిఓ వెంకట్ రెడ్డికి పూల మొక్కను అందజేస్తున్న నారాయణ పాఠశాల ఉపాధ్యాయులు

## పర్యావరణ పరిరక్షణ కోసం భాగస్వాములు కావాలి: ఆర్డిఓ వెంకట్ రెడ్డి



మొక్కలు నాటుతున్న విద్యార్థులు

రాజేంద్రనగర్, జూలై15(ప్రభాత ఉదయం) పర్యావరణ పరిరక్షణ కోసం సమాజంలోని ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని రాజేంద్రనగర్ ఆర్డిఓ వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు. వృక్షో రక్షతి రక్షిత. మానవ మనుగడ, సర్వ జీవుల సుఖజీవనానికి వృక్ష సంపదను రక్షించాలని రాజేంద్రనగర్ డివిజన్ రెవిన్యూ అధికారి వెంకట్ రెడ్డి అన్నారు. పచ్చదనం-పరిశుభ్రత, మొక్కల పెంపకం పై అత్తాపూర్ నారాయణ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ప్లే కార్డులు పట్టుకుని నినాదాలు చేస్తు చేసిన అవగాహన ర్యాలీకి వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులతో కలిసి మొక్కలు నాటించారు. ఈ సందర్భంగా నారాయణ పాఠశాల జోనల్ ఏజియం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతు "నీడ, పూలు ఫలాలు ఇవ్వడం మాత్రమేకాక ప్రాణవాయువును నిరంతరం విడుదల చేస్తూ చెట్లు జీవ కోటికి గొప్ప మేలు చేస్తున్నాయని అన్నారు.. ప్రిన్సిపల్ మధుమతి మాట్లాడుతు మన తెలంగాణ రాష్ట్రంలో 24% మాత్రమే పచ్చధనం వుందని దానిని కనీసం 60% రావడానికి ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటి వాటిని సంరక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకట్ రెడ్డి, శ్రీ చైతన్య పాఠశా లల ఏజీఎం శ్రీనివాస్ రెడ్డి, , ప్రిన్సిపాల్ మధుమతి, వైస్ ప్రిన్సిపల్స్ తులసీ, విద్యాదేవి, నైల, ఏఓ సుదర్శన్ , ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



హరితహారం కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

## న్యూ ఎం కె మాడల్ స్కూల్‌లో హరితహారం

బుద్వేల్, జూలై15(ప్రభాత ఉదయం):సులేమాన్ నగర్ డివిజన్ ఎం ఎం పహాడి ఇమాద్ నగర్ పటేల్ బిల్డింగ్‌లో గల న్యూ ఎం కె మాడల్ స్కూల్‌లో సోమవారం హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రిన్సిపాల్ అస్మా బేగం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. చిన్నారులకు మొక్కలను అందచేసి ఇళ్ల వద్ద పెట్టాలని సూచించారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.



## ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరిస్థాం

ఎస్పీ శ్రీనివాసరావు

ప్రజావాణికి ఫిర్యాదులు వెల్లువ

గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 15(ప్రభాత ఉదయం)జిల్లా ఎస్పీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 18 ఫిర్యాదులను జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు స్వీకరించారు. ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను సావధానంగా విన్నారు. ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులపై వెంటనే స్పందించి చట్టప్రకారం తగు చర్యలు తీసుకోవాలని ఆయా సర్కిల్ అధికారులకు, ఎస్సై లకు సూచించారు. భూ వివాదాలకు సంబందించి 10, గొడవలకు సంబందించి - 01 ప్లాట్స్ కబ్జా కు సంబంధించి - 02, పత్తి పంటను నాశనం చేయుటకు కు సంబంధించి -01, ఫోర్జరీ కి సంబంధించి - 01, వేదింపులకు సంబందించి - 01, ఇతర అంశాలకు సంబంధించి -02 ఫిర్యాదులు అందాయని జిల్లా ఎస్పీ తెలిపారు.

## అమ్మ మాట అంగన్వాడి బాట

ప్రైవేట్ స్కూలు వద్దు అంగన్ వాడి ముద్దు అనే నినాదంతో బడిబాట కార్యక్రమం



మొయినాబాద్ జులై 15 (ప్రభాత ఉదయం ) ప్రైవేట్ స్కూలు వద్దు అంగన్వాడి ముద్దు అనే నినాదంతో సోమవారం అంగన్ వాడి టీచర్లు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా చిన్నపిల్లలకు పౌష్టికాహారం అందించడంతోపాటు చదువుతో మంచి అలవాట్లను అంగన్వాడీలో నేర్పించడం జరుగుతుందన్నారు మండల పరిధిలోని చిలుకూరులో అంగన్వాడి కేంద్రంలో అమ్మమాట - అంగన్వాడి బాట అనే కార్య క్రమం తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 15 నుండి 20వ తేది వరకు ఈ కార్యక్రమం . నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది చిల్కూర్ గ్రామంలో అమ్మమాట - అంగనివాడి బాట కార్యక్రమం నిర్వహించడం. జరిగింది. ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం 2సం, 6 నెలలు దాటిన చిన్నారులను అంగన్వాడి కేంద్రంలోని ప్రీప్రైమరి పాఠశాలలో చేర్పించాలని ప్రభుత్వం సిద్దం చేసింది. ఇందుకోసం ఫ్రీ ప్రైమరి సిలబస్ ను సిద్దం చేసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎంపీడీవో సంధ్యారాణి ,గ్రామ కార్యదర్శి వెంకటేష్ గ్రామ పంచాయిత సిబ్బంది . కిశోర బాలికలు, తల్లులు, ఏ ఎల్ ఎం ఎస్ సి కమిటీ సభ్యులు, హెల్త్ డిపార్ట్మెంట్స్ టీచర్స్ ప్రైమరి స్కూల్ టీచర్స్, అంగవేవాడి టీవర్స్) హెల్త్ డిపార్ట్మెంట్ డాక్టర్స్ మరియు అంగనవాడి టీచర్లు ఆయాలు అంగశివాడి పిల్లలు తదితరులు పాల్గోని ఈ కార్య క్రమాన్ని ర్యాలి తీసి విజయ వంతం చేశారు



సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి శాసనసభా పక్ష నాయకుడు మహేశ్వర్ రెడ్డి

## తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం పూర్తి సహకారం అందిస్తుంది

బిజెపి శాసనసభాపక్ష నాయకుడు ఏలేటి మహేశ్వర్ రెడ్డి

రాజేంద్రనగర్, జూలై15(ప్రభాత ఉదయం) తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని బిజెపి తెలంగాణ రాష్ట్ర శాసనసభ పక్ష నాయకుడు ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అత్తాపూర్ ఎస్వీఎం హోటల్ అత్తాపూర్ లో బిజెపి చేవెళ్ల పార్లమెంట్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా అసంబ్లీ ఫ్లోర్ లీడర్ యేలేటి మహేశ్వర్ రెడ్డి . చేవెళ్ళ పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర రెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశంలో చేవెళ్ళ పార్లమెంట్ కి సంబంధించిన జాతీయ రహదారులు వికారాబాద్ వరకు ఎంఎం టి సి రైలు బీజాపూర్ హైవే కొరకు రాష్ట్ర ప్రభుత్వం భూ సేకరణ ప్రక్రియ పూర్తి చేస్తే కేంద్ర ప్రభుత్వం పనులు ప్రారంభిస్తామన్నారు. ఈనెల 18న తాండూరు ,పరిగి అసెంబ్లీ ల సభలు, 19న శేరిలింగంపల్లి, 20వ తేదీన చేవెళ్ళ , రాజేంద్రనగర్, 21వ తేదీన మహేశ్వరం అసంబ్లీల్లో పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిని గెలిపించిన ఓటరు మహాశయులకు కృతజ్ఞతా సభలు ఏర్పాటు చేయాలని నిర్ణయించడం జరిగింది. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నాయకులు కార్యకర్తలు వెంటనే స్పందించి సమస్యలను తీర్చాలని నిర్ణయించడం జరిగింది .ఈ సమావేశంలో రంగారెడ్డి రూరల్ జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి , మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం , బిజెపి రాష్ట్ర నాయకులు అంజన్ కుమార్, పాపయ్య గౌడ్ ,సెవెళ్ల మహేందర్, సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్, మల్లారెడ్డి, మున్సిపల్ చైర్మన్ మధు ఆనంతయ్య గౌడ్, రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి గణేష్ తదితరులు పాల్గొన్నారు.



రాజేంద్రనగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు బైఠాయించిన అంగన్ వాడీ టీచర్లు, వర్కర్లు

## జీవో నెంబర్ 10ని రద్దు చేయాలి

బుద్వేల్, జూలై15(ప్రభాత ఉదయం): తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం జీవో నెంబర్ 10 ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ అంగన్ వాడీ టీచర్లు, వర్కర్ లు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు . రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెన్షన్ పెంచాలని, వీ ఆర్ ఎస్ సౌకర్యం కల్పిస్తూ కొత్త జీవో ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి మాట్లాడుతూ, హెల్పర్లకు పాత పద్ధతిలోనే ప్రమోషన్ ఇవ్వాలన్నారు. 24 రోజుల సమ్మె సందర్భంగా అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ కు గత ప్రభుత్వం ఇచ్చిన హామీలతో పాటు, కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో పెట్టిన హామీలను అమలు చేయాలని కోరారు. 2023 సెప్టెంబర్ 11 నుంచి అక్టోబర్ 4 వరకు 24 రోజులు రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేయడం జరిగిందని తెలిపారు. హెల్పర్ల కు రిటైర్మెంట్ బెనిఫిట్స్, అంగన్వాడి టీచర్లకు రూ. 24 రోజుల సమ్మె కాలం వేతనాలు వెంటనే చెల్లించాలని, వేతనాలు ప్రతినెల 5వ తేదీ లోపల అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ కు చెల్లించాలని, రెండవ పీ ఆర్ సీ ఫైనల్ చేసేటప్పుడు పే స్కేల్ కనీస వేతనం నిర్ణయించాలన్నారు. జిఓ ఎంఎస్ఎఫ్ నెంబర్ 10ని రద్దు చేయాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ గా టీచర్స్ కి రెండు లక్షలు, హెల్పర్స్ కు ఒక లక్ష ఇస్తూ జీవో జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీ ఐ టీ యు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు జే.రుద్రకుమార్ , మండల కమిటీ సభ్యులు జి. కురుమయ్య, ఎన్.జంగయ్య, గండిపేట్ మండల కన్వీనర్ దప్పు ప్రవీణ్ కుమార్. అధ్యక్షురాలు సుధారాణి. సుమలత. మాధవి.మీనా. సులోచన. అనిత. షమీనా. పద్మ.జయమ్మ. అనేక మంది టీచర్స్ అండ్ హెల్పర్స్ పాల్గొనడం జరిగింది

# నాగోల్ ఎస్టీపీ ట్రయల్ రన్ ప్రారంభం

హైదరాబాద్, జూలై 15(ప్రభాత ఉదయం) ఈ నెలాఖరు లోపు నాగోల్ ఎస్టీపీని ప్రారంభానికి సిద్ధం చెయ్యాలని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం ఎస్టీపీ ప్రాజెక్టుల్లో భాగంగా ప్యాకేజీ-2 లో నిర్మిస్తున్న నాగోల్ ఎస్టీపీని ఆయన సందర్శించారు. వెట్ వెల్ దగ్గర ఇన్ లెట్ పంపులను స్విచ్ ఆన్ చేసి ట్రయల్ రన్ ప్రారంభించారు.ఎస్టీపీ ప్రాంగణంలో ఎండీ అశోక్ రెడ్డి పర్యటించి సీసీ రోడ్లు, లైటింగ్ పనుల్ని పరిశీలించారు. అంతర్గత రహదారుల నిర్మాణం సహా.. ముగింపు దశలో ఉన్న పనుల్ని త్వరితగతిన పూర్తి చేసి.. ప్రారంభానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. ఎస్టీపీ ప్రాంగణంలోని ఖాళీ స్థలంలో ల్యాండ్ స్కేపింగ్, పూల మొక్కలతో సుందరీకరణ పనులు చేపట్టాలని సూచించారు. అనంతరం ఎస్టీపీ ప్రాంగణంలో ఎండీ అశోక్ రెడ్డి మొక్క నాటి నీళ్లు పోశారు. ఈ కార్యక్రమంలో ఈడీ డా.ఎం. సత్యనారాయణ, ప్రాజెక్టు డైరెక్టర్-2 సుదర్శన్, సీజీఎం, జీఎం, ఎస్టీపీ ఇతర అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.



నాగోల్ వద్ద ఎస్టిపి ప్లాంట్ ట్రయల్ రన్ చేస్తున్న జలమండలి ఎండి అశోక్ రెడ్డి

### ఎస్టీపీ ప్రాజెక్టు వివరాలు

నగరంలో మురుగు నీటి వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పటిష్ఠ చర్యలు తీసుకుంటోంది. రోజూ ఉత్పన్నమయ్యే మురగు నీటిని వంద శాతం శుద్ధి చేయడానికి వీలుగా ఎస్టీపీల ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టింది.ఈ ప్రాజెక్టులో భాగంగా 3 ప్యాకేజీల్లో మొత్తం రూ.3866.41 కోట్ల వ్యయంతో 1259.50 ఎంఎల్డీల సామర్థ్యం గల 31 కొత్త మురుగు నీటి శుద్ధి కేంద్రాలు (ఎస్టీపీ) నిర్మించ తలపెట్టింది. వీటి నిర్మాణ బాధ్యతను జలమండలిపై పెట్టింది. కాగా వీటిని మొత్తం 5 సర్కిళ్లలో నిర్మిస్తున్నారు. అధునాతన సీక్వెన్సింగ్ బ్యాచ్ రియాక్టర్ టెక్నాలజీతో కొత్త ఎస్టీపీల నిర్మాణం జరుగుతోంది. వీటి నిర్మాణం పూర్తయి అందుబాటులోకి వస్తే.. రోజూ ఉత్పన్నమయ్యే మురుగును 100 శాతం శుద్ధి చేసే తొలి నగరంగా దక్షిణాసియాలోనే హైదరాబాద్ చరిత్ర సృష్టిస్తుంది.

### ప్యాకేజీల పరంగా వివరాలు

1) ప్యాకేజీ-1 లో అల్వాల్, మల్కాజ్ గిరి, కాప్రా, ఉప్పల్ సర్కిల్ ప్రాంతాల్లో రూ.1230.21 కోట్లతో 8 ఎస్టీపీలను ఏర్పాటు చేయనున్నారు. వీటి ద్వారా 402.50 ఎమ్మెల్డీల మురుగు నీటిని శుద్ధి చేస్తారు.

2) ప్యాకేజీ-2లో రాజేంద్రనగర్, ఎల్బీ నగర్ సర్కిల్ ప్రాతాల్లో రూ.1355.13 కోట్లతో 6 ఎస్టీపీలను ఏర్పాటు చేయనున్నారు. ఇక్కడ 480.50 ఎమ్మెల్డీల మురుగు నీటిని శుద్ధి చేస్తారు.

3) ప్యాకేజీ-3లో కూకట్ పల్లి, కుత్బుల్లాపూర్, శేరిలింగంపల్లి సర్కిల్ ప్రాంతాల్లో రూ.1280.87 కోట్ల వ్యయంతో 17 ఎస్టీపీలను ఏర్పాటు చేసి, ఇక్కడ 376.50 ఎమ్మెల్డీల మురుగు నీటిని శుద్ధి చేయనున్నారు.

### వంద శాతం మురుగు శుద్ధి లక్ష్యంగా..

హైదరాబాద్ అర్బన్ ఆగ్లోమెరేషన్ పరిధిలో ప్రస్తుతం రోజూ 1950 ఎంఎల్డీల మురుగు నీరు ఉత్పన్నమవుతోంది. ఇది జీహెచ్ఎంసీ ప్రాంతంలో 1650 ఎంఎల్డీలుగా ఉంది. ఇప్పటికే 25 ఎస్టీపీల ద్వారా 772 ఎంఎల్డీల మురుగు నీటిని (46 శాతం) శుద్ధి చేస్తున్నారు. ఇది దేశంలోని ఇతర నగరాలతో పోలిస్తే అధికం. మిగిలిన 878 ఎంఎల్డీల మురుగు నీటిని శుభ్రం చేయడానికి రూ.3866.41 కోట్ల వ్యయంతో కొత్తగా 31 ఎస్టీపీల నిర్మాణాలను ప్రభుత్వం చేపట్టింది. 2036 సంవత్సరం వరకు రాబోయే కాలంలో ఉత్పన్నమయ్యే మురుగును వీటి ద్వారా శుద్ధి చేస్తారు.

# పార్టీ ఏదైన మనవాడే గెలవాలి



గజమాలతో ఎమ్మెల్యేలను స్వాగతిస్తున్న వాల్మీకి సంఘం ప్రతినిధులు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పార్థసారథి...



మాట్లాడుతున్న గుంతకల్ ఎమ్మెల్యే జయ రాములు

**అప్పుడే రాజ్యాధికారాన్ని సాధిస్తాం**
**ఆత్మీయ సన్మాన సభలో ఎమ్మెల్యేలు పార్థసారథి**
**గుమ్మనూరు జయరాములు**
**వాల్మీకులంతా ఏకతాటిపై నిలవాలి**
**కర్నూలు వైసీపీ ఎమ్మెల్సీ మధుసూదన్ నాయుడు**
**వేలాదిగా తరలివచ్చిన వాల్మీకి నాయకులు**
**నీలి శ్రీనివాసులు ఆధ్వర్యంలో సభ సక్సెస్..**
**అల్లంపూర్ నుంచి భారీ ర్యాలీ, గజమాలతో స్వాగతం**
**పలికిన వాల్మీకులు**

అలంపూర్, జూలై15(ప్రభాత ఉదయం) రాజకీయాలు వేరైనా పార్టీలు వేరైనా ఎన్నికలు ఏవైనా గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాములు ఆదోని ఎమ్మెల్యే పార్థసారథిఅన్నారు. ఈ సందర్భం గా వారు వైసిపి కర్నూలు ఎమ్మెల్సీ మధుసూదన్ నాయుడు ఆంధ్రప్రదేశ్ టీడీపీ మహిళా కార్యనిర్వాహకురాలు గుడిసె కిష్టమ్మ లతో కలిసి అల్లంపూర్ చౌరస్తాలో ఐక్య వాల్మీకి పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఎర్రవల్లి మాజీ ఎంపిటిసి నీలి శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించిన వాల్మీకి ప్రజాప్రతినిధుల సన్మాన సభ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుమ్మనూరు జయరాములు మాట్లాడుతూ.. నా రాష్ట్రంలోని వాల్మీకులను నమ్ముకుని వైకాపా నుండి అదే నమ్మకంతో వాల్మీకులంతా ఏకతాటిపై కొచ్చి నన్ను మూడవసారి గెలిపించారని గుమ్మనూరు జయరాములు అన్నారు. వాల్మీకి సమాజం తమ హక్కుల కోసం పోరాడుతుందని అన్నారు. ఇది గుర్తించిన ఏపీలోని రాజకీయ పార్టీలు వాల్మీకులకు టికెట్లు ఇచ్చి గౌరవిస్తున్నాయని అదే నమ్మకంతో వాల్మీకులంతా ఏకమై వాల్మీకి నాయకులను గెలిపిస్తున్నారని అన్నారు. కానీ తెలంగాణలో ఉన్న రాజకీయ పార్టీలని వాల్మీకుల ఓట్లతో గద్దనెక్కుతూ వాల్మీకులను విస్మరిస్తున్నాయని అన్నారు. ఉమ్మడి జిల్లాలో సుమారు 6 లక్షల ఓట్లు ఉన్న వాల్మీకులకు టికెట్లు ఇవ్వడం లేదని రాజకీయంగా ఆర్థికంగా అనగదొక్కుతున్నారని ఆయన అన్నారు. భవిష్యత్తులో గద్వాల చక్రం తిప్పే నాయకుడిగా నీలి శ్రీనివాసులు చరిత్ర సృష్టించబోతున్నారని అన్నారు. అనంతరం ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్లుగా వాల్మీకులు అనగా పడుతున్నారని వాల్మీకుల హక్కుల కోసం తాను ఎన్నికల ప్రచారంలో మోడీ సభలో ఆయన దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు. ఉత్తర భారత దేశంలో వాల్మీకి సమాజానికి చెందిన వారంతా ఎస్టీలుగా ఉన్నారని కానీ ఏపీ తెలంగాణలో వాల్మీకులు ఎందుకు బీసీలుగా అనగా పడుతున్నారని ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేసినట్లు చెప్పారు. కచ్చితంగా వాల్మీకులకు న్యాయం చేస్తానని స్వయంగా ప్రధానమంత్రి మోడీగారి హామీ ఇచ్చారని గుర్తు చేశారు. వాల్మీకి నాయకులు అన్ని పార్టీలలో ఉండాలని అన్ని ఎన్నికలలో పోటీ చేయాలని టికెట్టు రాకపోయినా ఇండిపెండెంట్గా నిలబడి ప్రజలను చైతన్యపరిచి విజయం సాధించాలని అన్నారు. వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన వాడు ఎవరి నిలబడిన బోయలంతా ఐక్యతతో ఉండి ఓటు వేయాలని అన్నారు. రాజకీయ పార్టీలు మన సామాజిక వర్గానికి టికెట్లు ఇవ్వకపోతే ధైర్యంగా ముందుకు వచ్చి మా వాడికి టికెట్ ఇస్తేనే మీ పార్టీకి ఓటేస్తామని ధైర్యంగా చెప్పాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అల్లంపూర్ నియోజకవర్గం లో అన్ని మండలాలలో అన్ని గ్రామాలలో వాల్మీకులు పోటీ చేయాలని వారి విజయం కోసం అవసరమైతే నేను కూడా వచ్చి ప్రచారం చేస్తానని అన్నారు. తాను వైసీపీ పార్టీలో ఎమ్మెల్సీ అయిన వాల్మీకులనంతా ఏకతాటిపైకి తీసుకువచ్చే దాన్లో భాగంగా ఈ సభలో పాల్గొంటున్నానని ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్ నాయుడు అన్నారు. మేమంతా రాజకీయాలు వేరైనా పార్టీలు వేరైనా వాల్మీకుల కోసం కలిసికట్టుగా ముందుకు వెళ్తున్నామని ఇదే స్ఫూర్తితో తెలంగాణలో వాల్మీకులు ఐక్యతతో ఉండాలన్నారు. ఐక్య వాల్మీకి పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు కాయతూరు మద్దిలేటి అధ్యక్షతన ఎర్రవల్లి మాజీ ఎంపీటీసీ నీలి శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వాల్మీకి ప్రజాప్రతినిధుల సన్మాన సభకు ముఖ్య అతిథులుగా గుంతకల్ శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం, ఆదోని శాసనసభ్యులు పార్థసారథి, కర్నూల్ వైసీపీ ఎమ్మెల్సీ మధుసూదన్ నాయుడు, గుడిసె కృష్ణమ్మ (టిడిపి రాష్ట్ర కార్య నిర్వహక కార్యదర్శి,) వీరాంజనేయులు మాజీ చైర్మన్ , రామానాయుడు బైరాపురం రమణ, మేడికొండ మాజీ సర్పంచ్ వెంకటేష్ నాయుడు, ధనుంజయ, పైపాడు మోహన్, జగన్మోహన్ నాయుడు, సంజీవ నాయుడు, కృష్ణయ్య, గోకులపాడు శేషు, సంజీవ, మరియు అల్లంపూర్ నియోజకవర్గ వ్యాప్తంగా ఐజ రాజోలి వడ్డేపల్లి ఇటిక్యాల మనోపాడు ఉండవెల్లి అల్లంపూర్ మండలాలలోని ఆయా గ్రామాల నుండి సుమారు 8వేల మంది వాల్మీకి సోదరులు పాల్గొన్నారు.



## అధిక వర్షాలు పడుతున్న కారణంగా
## జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 15(ప్రభాత ఉదయం)జిల్లాలో వర్షాలు పడుతున్న కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పలు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శశికళ తెలిపారు. కురుస్తున్న వర్షాలకు దగ్గు, జలుబు, గొంతు నొప్పి, జ్వరం, కడుపు నొప్పి, వాంతులు, విరేచనాలు, శ్వాసకోశ సమస్యలు, తిన్న ఆహారం జీర్ణంకాక పోవడం వంటివి సీజనల్ వ్యాధులుగా వ్యాపించవచ్చు అన్నారు.. అంతేకాకుండా వర్షాకాలంలో వచ్చే మరి కొన్ని వ్యాధులు ఇన్ఫ్లుఎంజా, మలేరియా, డెంగ్యూ జ్వరం, టైఫాయిడ్ జ్వరంతో పాటు హెపటైటిస్- ఏ. ఈ వ్యాధులు ప్రధానంగా వెలుగు చూస్తుంటాయని, అన్నీ వయస్సుల వారు ఈ వ్యాధులు బారిన పడుతుంటారన్నారు. కానీ చిన్న పిల్లలు, వృద్ధుల్లో ఈ వ్యాధుల వలన ఎక్కువ హానీ ఉంటుందని , అందరూ ఇళ్లలో ఆహార పదార్థాలపై మూతలు ఉంచుకోవాలని, నీటిని కాచి వడపోసి త్రాగాలని, తప్పకుండా పరిశుభ్రతను పాటించాలని సూచించారు. భోజనానికి ముందు మరియు మరుగుదొడ్డికి వెళ్లి వచ్చిన అనంతరం సబ్బుతో చేతులు కడుకోవాలని అన్నారు జిల్లా నందు ఓఆర్ఎస్ డిపోలను ఏర్పాటు చేసి అత్యవసర మందులతో ఇంటింటి ఫీవర్ సర్వే చేస్తున్నారని తెలిపారు. మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఆశా కార్యకర్తలు , ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న వైద్యాధికారులు సిబ్బందితో ఎఎన్ఎం లు, హెల్త్ సూపర్వైజర్లతో ,ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేసి, ఎవరికైనా వైద్యము నందు ఇబ్బందులు ఉన్న వారిని తక్షణమే 108 సహాయంతో జిల్లాకు పంపాలని తెలిపారు.



## ప్రజావాణి ఫిర్యాదులు సత్వరమే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్**

గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 15(ప్రభాత ఉదయం)ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజల నుండి స్వీకరించిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బియం సంతోష్ అధికారులకు సూచించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుండి 48 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు అందజేసిన అర్జీలను జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్, అదనపు కలెక్టర్లు ముసిని వెంకటేశ్వరులు, నర్సింగరావులతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యల పరిష్కారం కోసం వచ్చిన దరఖాస్తులను ఎప్పటికి అప్పుడు పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



పల్లె చెరువు దళిత బస్తీ లో బోనాల పండుగ ఏర్పాట్లు గురించి తెలుసుకుంటున్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

## బోనాల ఉత్సవాల ఏర్పాట్లు పరిశీలించిన కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

బుద్వేల్, జూలై15(ప్రభాత ఉదయం): మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని పల్లెచేరువు దళిత బస్తీ లో బోనాల పండుగ సందర్భంగా చేపట్టాల్సిన సీసీ రోడ్డు మరమ్మత్తు పనులు, రోడ్డు ప్యాచ్ వర్క్స్, స్ట్రీట్ లైట్స్ , డివిజన్ లోని దేవాలయాలను రాజేంద్ర నగర్ నియోజక వర్గ కాంటెస్టడ్ ఎమ్మెల్యే అభ్యర్థి, మైలార్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి సోమవారం రాజేంద్రనగర్ సర్కిల్ జీహెచ్ఎంసీ, జలమండలి అధికారులతో కలిసి పరిశీలించడం జరిగింది. అనంతరం కాలనీ లోని సమస్యల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, త్వరతగతిన దేవాలయాల వద్ద అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించడం జరిగింది. బోనాల పండుగ సందర్భంగా దేవాలయాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ, సమస్యలు తలెత్తకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రజలందరు బోనాల పండుగ ను శాంతియుత వాతావరణంలో ఆనందంగా జరుపుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణ, కృపాకర్, ఎన్ను శంకర్ రెడ్డి, పాండు యాదవ్, టి. చిన్న, ఇంజనీరింగ్ విభాగం ఏఈ నరసింహ మూర్తి, వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్, ఎస్ ఎఫ్ ఏ సంగీతా, మహేందర్, లోక్ నాథ్, బస్తీ వాసులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ జన్మదిన వేడుకలు

**బాణాసంచా పేలుళ్లు...డప్పుల మోతలు... కార్యకర్తల నృత్యాలు...భారీ కేక్ కటింగ్‌లు...**
**అన్నదానాలు...ఉచిత వైద్య శిబిరాలు...మొక్కలు నాటిన కార్యకర్తలు, అభిమానులు**

కూకట్‌పల్లి, జూలై 15 (ప్రభాత ఉదయం): కూకట్ పల్లి నియోజకవర్గ%శీ% కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ జన్మదిన వేడుకలు సోమవారం మూసాపేట రాయల్ ఫంక్షన్ హాల్ లో కార్యకర్తల ఆనందోత్సాహాల మధ్య అంగరంగ వైభవంగా జరిగాయి. గొట్టిముక్కల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో రమేష్ పుట్టినరోజు వేడుకలకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసి భారీ కేక్స్ కట్ చేశారు. వేల మంది కార్యకర్తలకు ఇక్కడ అన్నదానం నిర్వహించారు. కెపిహెచ్బి కాలనీలో నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. విద్యుత్ కార్యాలయం వద్ద మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. రమ్య గ్రౌండ్ వద్ద బచ్చు రాజా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన



కేకును కట్ చేసి పేదలకు ఆహార ప్యాకెట్లను పంపిణీ చేశారు. బచ్చు మల్లి, శివచౌదరి, బాబ్జి ఆధ్వర్యంలో కేపీ హెచ్ బి బస్టాండ్ వద్ద ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వేడుకల్లో శేర్లింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీష్ గౌడ్, నాగిరెడ్డి, తూము వేణు, పుష్పరెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు లక్ష్మి, లక్ష్మయ్య మాజీ కౌన్సిలర్లు, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు, నాయకులు హాజరై బండి రమేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ ప్రెసిడెంట్ తూము వేణు, రేష్మ, డివిజన్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్, కృష్ణ రాజ్ పుత్, సంజీవరావు, మేకల మైకల్, ఫణీంద్ర కుమార్, దిండి అరవింద్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు రజితమ్మ, జోజమ్మ, సంధ్యా, యమునా, ప్రసాద్, శివ కుమార్ చౌదరి పిడికిలి గోపాల్ చౌదరి, బొచ్చు మల్లీ, బాబ్జి కుమార్, రాజు ముదిరాజ్, లుంగీ రాజు, శేషగిరిరావు, సుందరి పద్మ, రేణుక, సూరిబాబు, అబ్దుల్ బాకీ, లక్ష్మీనారాయణ, వెంకటేశ్వరరావు, అప్పారావు ,రంగస్వామి తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.



రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ ఎం వి భూపాల్ రెడ్డి కి వినతి పత్రం అందచేస్తున్న ఏ ఐ టీ యు సీ నాయకులు

## మధ్యాహ్న భోజన పథకాన్ని అక్షయపాత్రకిచ్చే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

బుద్వేల్, జూలై15(ప్రభాత ఉదయం): మధ్యాహ్న భోజన పథకాన్ని అక్షయపాత్రకిచ్చే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కె. రామస్వామి అన్నారు. తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (ఏ ఐ టీ యు సీ) బాధ్యులు, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో. సోమవారం రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ ఎం.వి భూపాల్ రెడ్డి కి వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఏఐటీయూసీ అధ్యక్షులు కెరామస్వామి తో పాటు ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాలోని 7 మండలాలు మహేశ్వరం , బాలాపూర్ , అబ్దుల్లాపూర్ మెట్ , హయత్ నగర్ , కొత్తూర్ , నందిగామ , శంషాబాద్ మండలాలను అక్షయపాత్రకు ఇవ్వాలని అధికారులు నిర్ణయించారన్నారు. . ఈ యొక్క నిర్ణయం అమలు జరిగితే సుమారు 23 సంవత్సరాలుగా మధ్యాహ్న భోజనం వంటలు చేస్తున్న కార్మికుల కుటుంబాలు రోడ్డున పడుతారన్నారు. . అనేక నష్ట కష్టాలను భరించి మధ్యాహ్న భోజన పథకాన్ని నిర్వహించారని గుర్తు చేశారు. మధ్యాహ్న భోజన కార్మికులుగా పనిచేసే వారంతా బడుగు బలహీన వర్గాలకు చెందినవారన్నారు. కార్మికుల పొట్ట కొట్టే నిర్ణయాన్ని అధికారులు ఉపసమరించు కోవాలన్నారు. గతం నుంచి పనిచేస్తున్న కార్మికులనే కొనసాగించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు ఈఎస్ ఐ, ఈపీ ఎఫ్, ప్రమాద బీమా సౌకర్యము, డ్రెస్ కోడ్, ఉద్యోగ భద్రత, సమాన పనికి సమాన వేతనం, కార్మికులకు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి కె. చందు యాదవ్, మధ్యాహ్న భోజన కార్మికులు వడ్ల.మంజుల, ఎస్.సంతోష , ఎస్.అండాలు, ఆర్.రాములమ్మ , వై.పద్మ , తదితరులు పాల్గొన్నారు.



## ఉన్నత విద్యలో నాణ్యమైన విద్యను అభ్యసించాలి

**సిమెన్స్ ఈడిఏ ఇండియా సీనియర్ హ్యూమన్ రిసోర్స్ మెనేజర్ ప్రగతిరాగూర్**

మొయినాబాద్ జులై 15 (ప్రభాత ఉదయం) ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థులు క్రమ శిక్షణతో నాణ్యమైనవిద్యను అభ్యసిస్తే బంగారు భవిష్యత్తు ఉంటుందని సిమెన్స్ ఈడిఏ ఇండియా సీనియర్ హ్యూమన్ రిసోర్స్ మెనేజర్ ప్రగతిరాగూర్, హైదరాబాద్ జేపీ మొర్గాన్ చెంజ్ వైస్ ప్రెసిడెంట్ మురళీసాయిసందీప్లు పేర్కొన్నారు. మండల పరిధిలోని అజీజ్నగర్ సమీపంలో గల కేఎల్ డీమ్డ్ టూబీ యూనివర్సిటీ కళాశాలలో ఒరియంటేషన్ డే కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ.రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు వారు పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన టెక్నాలజీతో నాణ్యమైన విద్యను అభ్యసించాలని సూచించారు. విద్యతో పాటు ప్రాక్టిక్స్, ప్రయోగాలు ఎంతో అవసరమన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, డేటా సైన్స్, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, కంప్యూటర్ సైన్స్, ఇంజనీరింగ్లో సైబర్ సెక్యూరిటీలలో ఆధునీక కోర్సులతో విద్యార్థులకు బంగారు భవిష్యత్తు అవకాశాలు ఉన్నాయని తెలిపారు. విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకోని ముందుకు సాగితే అనుకున్నది సాధిస్తారని సూచించారు. ముఖ్యంగా విద్యార్థులలో క్రమశిక్షణ, ఓపిక ఎంతో అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ఛాన్సలర్ డాక్టర్ పార్థసారథి వర్మ, డాక్టర్ ఏ. కోటేశ్వర్రావు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



## పొదుపు మహిళా సమాఖ్యలకు గౌరవ వేతనం ఇవ్వాలి

**సీఐటీయూ మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్**

కూకట్‌పల్లి, జూలై 15 (ప్రభాత ఉదయం) కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ మండల పరిధిలోని చెరబండరాజు నగర్ కమ్యూనిటీ హాల్ లో జరిగిన పొదుపు మహిళ సమాఖ్య లీడర్ల సమావేశంలో సీఐటీయూ యూనియన్ లో చేరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ మాట్లాడుతూ మహిళ సమాఖ్య లీడర్ లకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే గౌరవ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత 20సం.గా పొదుపు సంఘాలు పెడుతూ వడ్డీలను వసూళ్లు చేసి జీహెచ్ఎంసి ఇస్తున్నారు. ప్రతి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకుపోతున్నారు. 20 సం. నుండి రూపాయి లేకుండా వెట్టిచాకిరి చేస్తున్నారు. ప్రభుత్వాలు, జీహెచ్ఎంసీ అధికారులు స్పందించి మాకు గౌరవ వేతనాలు ఇస్తారని వేయి కళ్ళతో ఎదురు చూస్తున్నారు. వారి ఆశలు నిరాశాలుగానే మిగిలాయని, మా శ్రమను గుర్తించి తక్షణమే మాకు గౌరవ వేతనం ఇవ్వాలని, లేని పక్షంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ సీనియర్ నాయకురాలు ఏ. విజయ మహిళ సమాఖ్య లీడర్ లు గణిక , దేవి, సంతోషి , స్వరూప , లావణ్య,ఆనంతలష్మీ, సరస్వతి, యోగేశ్వరీ, భాగ్యలక్ష్మి, లత, మధులత, కవిత,అన్నపూర్ణ, బిబి ఎస్కె, వెంకటేశ్వరి,శ్రీదేవి, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బల్కంపేట ఎల్లం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాధవరం కృష్ణారావు, నవీన్ కుమార్



కూకట్‌పల్లి, జూలై 15 (ప్రభాత ఉదయం) కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కే నవీన్ కుమార్ సోమవారం బల్కంపేటలోని శ్రీ ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కూకట్‌పల్లి నియోజకవర్గ ప్రజలందరూసుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని ఆ తల్లిని వేడుకున్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. "RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.